KANCHARLA
మనసులో మాట
సంచలన తెలుగు దిన పత్రిక
రాయలసీమ
కర్నూలు | అనంతపురం
చిత్తూరు | కడప
గురువారం 16 ఏప్రిల్ 2026
పేజీ : 3

## కృష్ణపట్నం పోర్ట్ ను సందర్శించిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి

# కార్యకలాపాల విస్తరణ



### - ఎగుమతి - దిగుమతి సామర్థ్యం పెంచే విధంగా
### - పోర్టు విస్తరణ పనులు చేపట్టాలని సూచన



**సర్వేపల్లి ముత్తుకూరు ఏప్రిల్ 15 (మనసులో మాట)..** నెల్లూరు జిల్లా ముత్తుకూరు మండలం అదాని కృష్ణపట్నం పోర్ట్ ను బుధవారం పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా నెల్లూరు ఎంపీ ఎమ్మెల్సీ సర్వేపల్లి ఎమ్మెల్యే జిల్లా నాయకులతో పాటు పోర్టు ప్రతినిధులతో కలిసి షిప్ లో మంత్రి శుక్ల ప్రయాణించారు. అనంతరం మంత్రిపోర్టు మొత్తం పర్యవేక్షించడంతో పాటు పోర్టుకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. కృష్ణపట్నం పోర్టు కార్యకలాపాల విస్తరణ, కంటైనర్ టెర్మినల్ పునరుద్ధరణ మౌలిక సదుపాయాల కల్పనపై వంటి అంశాలపై ఆయన చర్చించారు. ఎగుమతి దిగుమతి సామర్థ్యం పెంచే విధంగా పోర్టు విస్తరణ పనులు చేపట్టాలని సూచించారు .పోర్టు కార్యకలాపాలు పెరగడం ద్వారా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. ఆయన వెంట నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి , సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్యలతో, సీఈ రాఘవరావు, పోర్టు ప్రతినిధులు పాల్గొన్నారు.



## విద్యామంత్రికి సమస్యలు విన్నవించిన నోబుల్ టీచర్స్ అసోసియేషన్

# 1998 ఎంటిఎస్ పట్ల సానుకూలత

పలమనేరు ఏప్రిల్ 15( మనసులో మాట):రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తిరుపతి విచ్చేసిన సందర్భంగా బుధవారం నోబుల్ టీచర్స్ అసోసియేషన్ కలిసి రాష్ట్రంలోని పలు ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి సంభందించి వినతిపత్రంఅందించారు. అందులో ప్రధానంగా గత మూడేళ్ల క్రితం 1998 డి.ఎస్.సి. క్వాలిఫైడ్ లకు మినిమం టైం స్కేల్ - మిగతా వార్త 2లో



# కూటమి పాలనలో అభివృద్ధి పరుగులు

**అప్పుడూ, ఇప్పుడూ అభివృద్ధి చంద్రబాబు నాయుడుతోనే సాధ్యం**

మిగతా 4



## రిలయన్స్ మార్ట్ వద్ద అవేర్నెస్

**పలమనేరు ఏప్రిల్ 15( మనసులో మాట):** ఏప్రిల్ 15 తేదీ నుండి అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా ఆర్టీసీ బస్టాండ్ నందు, రిలయన్స్ మార్ట్ నందు అవేర్నెస్ అండ్ మక్ డ్రిల్ల్ నిర్వహించడమైనది.ఈ ఏడాది నినాదం: సురక్షిత పాఠశాలలు, సురక్షితమైన ఆసుపత్రులు అగ్ని మాపక భద్రతపై స్పృహ ఉన్న సమాజం మంటలను నివారించడానికి కలిసి పనిచేస్తాయి. “వారోత్సవాల కార్యక్రమ ప్రణాళిక లో భాగంగా రెండవ రోజు పలమనేరు ఆర్టీసీ బస్టాండ్ నందు రిలయన్స్ ఎస్- మార్ట్ నందు మోక్ డ్రిల్ల్ అండ్ అవేర్నెస్ ప్రోగ్రాము లలో భాగంగా ప్రజలకు అత్యవసర పరిస్థితుల యందు ప్రమాదాలు సంభవించినప్పుడు ఏ విధంగా ఆ ప్రమాదాల నుండి తమను తాము కాపాడుకోవడం, ఆస్తిరక్షణ చేసుకోవడం గురించి తెలియపరచడమైనది. ప్రజలలో అగ్ని ప్రమాదాల గూర్చి అవగాహన తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వారికి వివరించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో అగ్నిమాపక కేంద్రాధికారిమనోగరన్,సి.సుమన్, లీడింగ్ ఫైర్ మాన్ పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో పల్లె సీమలు అభివృద్ధికి చిరునామా

### - మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి



**సర్వేపల్లి /ముత్తుకూరు ఏప్రిల్ 15 (మనసులో మాట)..** రాష్ట్రంలో చంద్ర బాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వంలో పల్లె సీమలు అభివృద్ధికి చిరునా మా అని పెట్టుబడులు మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు. నెల్లూరు జిల్లా, సర్వేపల్లి నియోజకవర్గం ముత్తుకూరు మండలం నేలటూరు పాలెం గ్రామంలో బుధవారం రూ. 30.39 లక్షలతో తో నూతనంగా నిర్మించిన అంతర్గత సిమెంట్ రోడ్లను మంత్రి ప్రారంభించారు. అనంతరం ముత్తుకూరు లో అన్న క్యాంటీన్ ప్రారంభించిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సహచర నేతలతో కలిసి అన్న క్యాంటీన్ లో టోకెన్ తీసుకుని భోజనం చేశారు. శుచి, శుభ్రతతో కూడిన అన్న క్యాంటీన్ భోజనం చాలా బాగుందంటూ మంత్రి కితాబిచ్చారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో అన్న క్యాంటీన్ లు పేదవాడి ఆకలి తీర్చే అన్నపూర్ణగా మారాయని ఆయన తె ి ఎా ం ు . ఈ కార్యక్రమాల్లో మంత్రితో పాటు పాల్గొన్న ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర యాదవ్, మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య తదితరులు పాల్గొన్నారు.



మిగతా 4

## నో వాచింగ్

# ఓన్లీ యాక్షన్

**ప్రభుత్వ భూములు అక్రమిస్తే తప్పవు చర్యలు**

**- తహశీల్దార్ తిరుమల బాబు**



# టీడీపీలో 'దగ్గుమళ్ల'కు సముచిత స్థానం

## - పొలిట్ బ్యూరో సభ్యునిగా నియామకం

**చిత్తూరు, ఏప్రిల్ 15,(మనసులో మాట):** తెలుగుదేశం పార్టీ జాతీయ కమిటీలో చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ల ప్రసాదరావుకు సముచిత స్థానం దక్కింది. పార్టీకి ఆయన అందిస్తున్న సేవలను గుర్తించిన అధిష్టానం, అత్యున్నత నిర్ణాయక మండలి అయిన పొలిట్ బ్యూరోలో ఆయనకు చోటు కల్పించింది. ఒక సాధారణ దళిత కుటుంబం నుండి వచ్చి, ఉన్నత అధికారిగా సేవలు అందించి, నేడు ప్రజా ప్రతినిధిగా అంచెలంచెలుగా ఎదిగిన దగ్గుమళ్లకు దక్కిన ఈ గౌరవం పట్ల జిల్లా వ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. బాపట్ల జిల్లా చినగంజాం మండలం చింతగుంపల్లి గ్రామానికి చెందిన దగ్గుమళ్ల ప్రసాదరావు విద్యాభ్యాసంలో మొదటి నుండి ప్రతిభ కనబరిచారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి జర్నలిజం, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ నుండి పొలిటికల్ సైన్సులో పీజీ పూర్తి చేసిన ఆయన, ఐఆర్ఎస్ అధికారిగా భారత ప్రభుత్వ ఆదాయపు పన్నుల శాఖలో జాయింట్ కమిషనర్ హోదాలో విశేష సేవలు అందించారు. 2019లో స్వచ్ఛంద పదవీ విరమణ పొందిన అనంతరం ఆయన రాజకీయాల్లోకి ప్రవేశించారు. అధికారిగా ఉన్న సమయం నుండే ఆయన సమాజంలోని అట్టడుగు వర్గాల సంక్షేమం కోసం పరితపించేవారు. ముఖ్యంగా పర్చూరు, అద్దంకి, చీరాల, బాపట్ల నియోజకవర్గాల్లోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనారిటీల విద్యా, ఆరోగ్య, ఆర్థిక సమస్యల పరిష్కారానికి వ్యక్తిగత స్థాయిలో కృషి చేశారు. స్వచ్ఛంద సంస్థలతో కలిసి పనిచేస్తూ సామాజిక సమస్యలపై లోతైన అవగాహన పెంచుకున్న ఆయన, నేడు పార్లమెంటు సభ్యుడిగా ప్రజలకు చేరువయ్యారు. అంతర్జాతీయ సంబంధాలు, ఆర్థిక అంశాలపై ఆయనకు ఉన్న పట్టు పార్టీకి అదనపు బలాన్ని ఇస్తుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు తన మేధస్సుతో, అంకితభావంతో పనిచేసిన దగ్గుమళ్లను పొలిట్ బ్యూరో సభ్యుడిగా నియమించడం ద్వారా టీడీపీ అధిష్టానం దళిత వర్గాలకు పెద్దపీట వేసింది. సామాజిక సేవే లక్ష్యంగా సాగుతున్న ఆయన ప్రయాణంలో ఈ పదవి ఒక కలికితురాయిగా నిలిచింది. ఈ నియామకం ద్వారా చిత్తూరు జిల్లాలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని కేడర్ ధీమా వ్యక్తం చేస్తోంది. దగ్గుమళ్ల ప్రసాదరావుకు దక్కిన ఈ అగ్రస్థానం ఆయన నిరంతర కృషికి, పారదర్శకమైన ప్రజా సేవకు లభించిన గుర్తింపుగా అందరూ అభివర్ణిస్తున్నారు.

# కూటమి పాలనలో అభివృద్ధి పరుగులు

## అప్పుడూ, ఇప్పుడూ అభివృద్ధి చంద్రబాబు నాయుడుతోనే సాధ్యం

**సర్వేపల్లి ముత్తుకూరు ఏప్రిల్ 15 (మనసులో మాట)..** ముత్తుకూరు మండలం నేలటూరు పాళెంలో రూ.30.59 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్లను సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డితో కలిసి ప్రారంభించిన సందర్భంగా రాష్ట్ర మంత్రివర్యులు బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధికి మారుపేరు తెలుగుదేశం పార్టీ అన్నారు. 2014-19 మధ్య టీడీపీ పాలనలో గ్రామగ్రామాన అభివృద్ధి పనులు జాతరలా జరిగాయని తెలిపారు. 2019-24 మధ్య వైసీపీ పాలనలో అభివృద్ధి పూర్తిగా స్తంభించిందన్నారు. 2024లో కూటమి అధికారంలోకి వచ్చాక అభివృద్ధి పనులు మళ్లీ మొదలయ్యాయి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆశీస్సులు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అండదండలతో సీఎం చంద్రబాబు నాయుడు అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారు. ప్రతి గ్రామంలో సీసీ రోడ్ల, డ్రైన్ల నిర్మాణంతో పాటు వివిధ రకాల అభివృద్ధి పనులు పెద్ద ఎత్తున జరుగుతున్నాయని తెలిపారు. అనంతరం సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ పాలనలో అభివృద్ధిని విస్మరించి



దోపిడీపైనే దృష్టి పెట్టారని విమర్శించారు. కాలుష్యంతో అల్లాడుతున్న నేలటూరు గ్రామాన్ని తరలించేందుకు గత టీడీపీ ప్రభుత్వ హయాంలోనే చర్యలు చేపట్టాం ప్రధాన గ్రామం కోసం మాదరాజుగూడూరు వద్ద భూమి కేటాయించి ఇళ్ల నిర్మాణం కూడా ప్రారంభించామన్నారు. మత్స్యకారుల కోసం చేపట్టిన ఇళ్ల నిర్మాణం వావిలేటిపాడు వద్ద పునాదుల స్థాయిలోనే నిలిచిపోయిందన్నారు.ఎస్సీ కాలనీ వాసుల కోసం భూసేకరణ జరగాల్సివుంది...2019కి ముందు కొన్ని ప్రాంతాలను పరిశీలించాం...ఎన్నికల కోడ్ తో ఆ ప్రక్రియ ఆగిపోయిందన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో నేలటూరు వాసులపై కక్షకట్టినట్టుగా ఇళ్ల నిర్మాణాన్ని అర్థంతరంగా ఆపేశారని తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చాక మొదట మాదరాజుగూడూరు వద్ద పనులను పూర్తి చేయిస్తున్నామన్నారు. ఆర్అండ్ఆర్ కాలనీల నిర్మాణం పూర్తి చేయడానికి ఏపీ జెన్ కో తో పాటు సెయిల్ కంపెనీ నిధులు ఇవ్వాల్సివుందని తెలిపారు.ఒప్పందం ప్రకారం నిధులు కేటాయిస్తే ఆర్ అండ్ ఆర్ కాలనీల నిర్మాణం త్వరితగతిన పూర్తవుతుందన్నారు . గ్రామం తరలింపు పేరుతో నేలటూరులో అభివృద్ధి పనులు నిలిచిపోతున్నాయి. నేలటూరు తరలింపునకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, ఏపీ మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, ఏఫీ ఇన్ లాండ్ వాటర్ వేస్ అథారిటీ చైర్మన్ డాక్టర్ జెడ్.శివప్రసాద్, ఏపీ కనీస వేతన సలహా మండలి చైర్మన్ పెళ్లకూరు శ్రీనివాసులు రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు శీపారెడ్డి వంశీధర్ రెడ్డి, జనసేన నియోజకవర్గ ఇన్ చార్జి బొబ్బేపల్లి సురేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# నో వాచింగ్ ఓన్లీ యాక్షన్

## ప్రభుత్వ భూములు అక్రమిస్తే తప్పవు చర్యలు

## - తహశీల్దార్ తిరుమల బాబు





**కడప, ఏప్రిల్ 15 (మనసులో మాట)..** కడప జిల్లా, సిద్దవటం మండలం, జంగాలపల్లి రెవెన్యూ గ్రామం కమ్మ పాలెం గ్రామానికి సంబంధించిన 207,218 సర్వే నం. ల లోని 20 ఎకరాల ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అవ్వటం వలన, కలెక్టర్ ఆదేశాల మేరకు.... సిద్దవటం మండల తహసీల్దార్ ఆకుల తిరుమల బాబు, వారి రెవెన్యూ సిబ్బందితో కలిసి పోలీస్ ప్రొటెక్షన్ ద్వారా జేసీబీ యంత్రాలతో కబ్జాదారులు నాటిన మొక్కలను, ఫెన్సింగ్ ఫోల్స్ ను తీసివేయటం జరిగింది. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ సిద్దవటం మండలం లో ఏ గ్రామంలో అయిన ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రభుత్వ భూములను అక్రమిస్తే కేసులు కూడా నమోదులు చేస్తామని హెచ్చరించారు.

## విద్యామంత్రికి సమస్యలు విన్నవించిన నోబుల్ టీచర్స్ అసోసియేషన్

# 1998 ఎంటీఎస్ పట్ల సానుకూలత

- మొదటి పేజీ తరువాయి విధానంలో కాంటాక్ట్ పద్దతిలో నియమించడం జరిగిందని ఇందులో సగం మంది 60 సంవత్సరాలు పూర్తి చేసుకొని ఈ పాటికే సర్వీస్ నుంచి వైదొలగారనివిన్నవించారు.ప్రస్తుతం వీరు కేవలం 2600 మంది వరకే సర్వీస్ లో ఉన్నారన్నారు. వీరికి 62 సంవత్సరాల సర్వీస్ పెంపు 12 నెలల జీతాలు అందించి తక్షణశీ ఆదుకోవాల్సి ఉందన్నారు. దీనికి విద్యామంత్రి లోకేష్ స్పందిస్తూ... సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని సానుకూలంగామాట్లాడారు.ఇందులకు మంత్రిని కలిసిన చిత్తూరు జిల్లా నోబుల్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ వేటుకూరి జయప్రకాష్ నాయుడు,ప్రధాన కార్యదర్శి చందనం రామయ్యులు మంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.




## తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్న ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా

**తిరుపతి, ఏప్రిల్ 15 (మనసులో మాట):** ఆలయ అధికారులు, బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డితో కలిసి ఘన స్వాగతం పలికిన తిరుపతి, తిరుచానూరు బిజెపి నాయకులు మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు పుష్పరెడ్డి, అనంతరం ముఖ్యమంత్రితో కలిసి ప్రత్యేక అమ్మవారి దర్శనం, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## ఇంటర్ మొదటి, రెండవ సంవత్సరం పరీక్షా ఫలితాలలో ప్రభంజనం



**పలమనేరు ఏప్రిల్ 15 ( మనసులో మాట):** 20 25 - 26 విద్యా సంవత్సరం నందు ఇంటర్ మొదటి మరియు రెండవ సంవత్సరం పరీక్షా ఫలితాలలో ప్రభంజనం సృష్టించిన పలమనేరు శ్రీ వివేకానంద జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం నందు ఎస్. కబసం, ఎంపీసీ నందు470/461, టీజీ లోహిత ఎంపీసీ నందు470/456, ఎస్. పూజ సిఇసి నందు500/474, రెండవ సంవత్సరం నందు ఎస్ అప్స అంజుమ్ ఎంపీసీ నందు1000/982, ఎస్ నూర్ షావలి ఎంపీసీ నందు 1000/942, ఎస్ పస్మీన బైపీసీ నందు 1000/940, మార్కులతో ప్రభంజనం చాటారు. ఇంతటి ఉత్తమ ఫలితాలు సాధించడానికి సహకరించిన మా విద్యార్థిని, విద్యార్థులకు అధ్యాపక బృందానికి శ్రేయోభిలాషులకు కళాశాల కరస్పాండెంట్ జి. శ్రీనివాసులు నాయుడు, అకాడమిక్ డైరెక్టర్ జి. నీరజ్ ప్రసాద్ నాయుడు, కృతజ్ఞతలు తెలియజేశారు.

### బత్తలపల్లి, ఇందిరమ్మ కాలనీలో సమస్యల పరిష్కారానికి

# మంత్రి సత్యకుమార్ యాదవ్ తక్షణ చర్యలు

**- వీధి దీపాలు, తాగునీటి సమస్యల పరిష్కారానికి చర్యలు ప్రారంభం**

**- 20వ తేదీలోపు సీసీ రోడ్లు, డ్రైనేజ్ అంచనాలు సిద్ధం చేయాలి - కాలనీలో మౌలిక వసతుల అభివృద్ధికి మంత్రి కట్టుబడి ఉన్నారు**



**బత్తలపల్లి, ఏప్రిల్ 15 (మనసులో మాట)..** ధర్మవరం నియోజకవర్గం బత్తలపల్లి మండల కేంద్రంలోని ఇందిరమ్మ కాలనీలో మంగళవారం నిర్వహించిన మా ఊరు మన జెండా కార్యక్రమానికి రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా మంత్రి ఇందిరమ్మ కాలనీని సందర్శించి అక్కడి ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను ఆత్మీయంగా విన్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు తమ ప్రాంతంలో నెలకొన్న పలు మౌలిక సదుపాయాల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా వీధి దీపాల లేమి, సీసీ రోడ్ల అభావం, డ్రైనేజ్ కాలువల సమస్యలు, తాగునీటి కొరత వంటి అంశాలను వివరించారు. ప్రజల సమస్యలపై వెంటనే స్పందించిన మంత్రి సత్యకుమార్ యాదవ్, ఆయన నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబుని మండల అధికారులతో సమన్వయం చేసుకుని సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. మంత్రి ఆదేశాల మేరకు బుధవారం మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు, బత్తలపల్లి మండల ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శి, ఆర్డబ్ల్యూఎస్, హౌసింగ్ ఏఈ అధికారులను సమన్వయం చేసుకొని మండల అధికారులతో కలిసి ఇందిరమ్మ కాలనీని ప్రత్యక్షంగా సందర్శించారు. కాలనీలో తక్షణమే వీధి దీపాలను ఏర్పాటు చేయాలని, తాగునీటి సమస్యలు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను హరీష్ బాబు సూచించారు. అదేవిధంగా, ఈ నెల 20వ తేదీ లోపు సీసీ రోడ్లు మరియు డ్రైనేజ్ కాలువల నిర్మాణానికి సంబంధించిన అంచనాలను సిద్ధం చేసి పనులను ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని వెంటనే స్పందించి పరిష్కార దిశగా చర్యలు చేపట్టడం మంత్రి సత్యకుమార్ యాదవ్ గారి ప్రజాహిత దృక్పథాన్ని ప్రతిబింబిస్తోందని హరీష్ బాబు అన్నారు. కాలనీలో మౌలిక వసతుల కి మరియు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి మంత్రి కట్టుబడి ఉన్నారని హరీష్ బాబు తెలిపారు.


# సర్వే నంబర్ 650-2లో అక్రమ నిర్మాణాలు వెంటనే తొలగించాలి

**- సిపిఐ డిమాండ్**



**ధర్మవరం, ఏప్రిల్ 15 (మనసులో మాట)..** సర్వే నంబర్ 650-2లో జరిగిన అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ధర్మవరం పట్టణంలోని ఎంఆర్ఓ కార్యాలయం వద్ద సిపిఐ ఆధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు మాట్లాడుతూ, ప్లంబర్స్ మరియు ఎలక్ట్రీషన్స్ కోసం ప్రభుత్వం కేటాయించిన రెండు ఎకరాల భూమిని కొంతమంది రాజకీయ నాయకుల అండతో అన్యాక్రాంతం చేసి అక్రమంగా భవనాలు నిర్మించారని ఆరోపించారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఆ నిర్మాణాలను తొలగించి కార్మికులకు న్యాయం చేయాలని ఆయన కోరారు. అధికారులు చర్యలు తీసుకోకపోతే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్, ఏఐటీయూసీ నాయకులు ఎర్రంశెట్టి రమణ, సహాయ కార్యదర్శి శ్రీనివాసులు, చేనేత కార్మిక సంఘం నాయకులు వెంకటస్వామి, వెంకటనారాయణ, మీటర్ రీడర్స్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్ కుమార్, జిల్లా గౌరవ అధ్యక్షులు దస్తగిరి, ఆదినారాయణ, మహిళా సమైక్య నాయకులు లలితమ్మ, లింగమ్మతో పాటు ప్లంబర్స్ అండ్ ఎలక్ట్రీషన్ కార్మిక సంఘం నాయకులు గోవిందరాజు, లక్ష్మీనారాయణ, తాజుద్దీన్, సురేంద్ర, రామకృష్ణ, ఓబులేసు, చిన్న, జనార్ధన్, బాబావలి, మసూద్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మోహన్ రెడ్డిని సన్మానించిన టిడిపి నేతలు



**సిద్ధవటం, ఏప్రిల్ 15 (మనసులో మాట)..** తెలుగుదేశం పార్టీ మండల మాజీ అధ్యక్షులు శనివారం మోహన్ రెడ్డి కి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర స్థాయి కార్యదర్శి నియామకంపై బుధవారం రాత్రి ఆయన స్వగృహంలో మండల టిడిపి నేతలు ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి శనివారపు మోహన్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ విజయం కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు తప్పకుండా గుర్తింపు లభిస్తుందని రాష్ట్ర కార్యదర్శిగా నా బాధ్యతను పూర్తిగా పార్టీ విజయం కోసం కష్టపడతానని తెలిపారు అనంతరం మోహన్ రెడ్డిని ఘనంగా సన్మానించి శాలువా సత్కరించి పూలమాలవేసి మిఠాయిలు పంచి సంబరాలు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షులు, దశరథ నాయుడు, రాష్ట్ర బీసీ సెల్ కార్య నిర్వహణ కార్యదర్శి కాడే శ్రీనివాసులు నాయుడు, నిత్య పూజేశ్వర ఆలయ చైర్మన్ రాజేంద్రప్రసాద్ మాజీ ఎంపీపీ నరసింహారెడ్డి మల్లు విజయ భాస్కర్ రెడ్డి, పిచ్చిరెడ్డి, యువ నాయకులు తుర్ర ప్రతాప్ నాయుడు సునీల్ కుమార్ రెడ్డి, రామ్మూర్తి రెడ్డి సుబ్బరాయుడు, వెంకట సుబ్బారెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారుద.



# సీజనల్ వ్యాధులపై అవగాహన

## - డిప్యూటీ భాగ్యలక్ష్మి

**ధర్మవరం ఏప్రిల్ 15 (మనసులో మాట)..** పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సీజనల్ వ్యాధులపై మెడికల్ ఆఫీసర్లకు సూపర్వైజర్లకు డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ భాగ్యలక్ష్మి, డి ఎం ఓ డాక్టర్ చెన్నారెడ్డి అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ ,చికెన్ గున్యా, వ్యాధులపై ప్రజలకు అందరికీ అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు తెలిపారు. ఎక్కడా ఎటువంటి వ్యాధులతో మృతి చెందకుండా తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని వారు తెలిపారు. ప్రజల ద్వారా ఫిర్యాదులు రాకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా మలేరియా ఆఫీస్ వెంకటేష్, గోపి నాయక్, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ జయరాం, ఎం పి హెచ్ ఈ ఓ లు, హెల్త్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## చేనేత కార్మికులకు

# ఆర్థిక సహాయం..

## - ఎన్టీఆర్ ఫ్యాన్స్ అధ్యక్షుడు అంకె రామాంజనేయులు



**ధర్మవరం ఏప్రిల్ 15 (మనసులో మాట)..** పట్టణంలోని శాంతినగర్ కు చెందిన హరీష్ అనే చేనేత కార్మికుడు రోడ్డు ప్రమాదంలో గాయపడి మంచానికే పరిమితం కావడంతో, సమాచారం తెలుసుకున్న ఎన్టీఆర్ ఫ్యాన్స్ అధ్యక్షులు అంకె రామాంజనేయులు దాతల సహకారంతో, ఎన్టీఆర్ ఫ్యాన్స్ సహకారంతో ఆ కుటుంబానికి 19 వేల రూపాయల నగదు, 7000 రూపాయలు విలువ చేసే నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ఎన్టీఆర్ ఫ్యాన్స్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వెంకి, కార్యదర్శి నవ కుమార్, సహకార దర్శి రమేష్, ప్రధాన కార్యదర్శి తుకారాం తోపాటు వేణు, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చేనేత కార్మిక సంఘం 90 వ ఆవిర్భావ దినోత్సవం

**ధర్మవరం ఏప్రిల్ 15 (మనసులో మాట)..** చేనేత కార్మికులకు ఇచ్చిన హామీ లను వెంటనే ప్రభుత్వం అమలు చేయాలి సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు, చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వెంకటనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ధర్మవరం పట్టణం లో స్థానిక కదిరి గేట్ దగ్గర గల చేనేత విగ్రహం దగ్గర ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం 90వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటనారాయణ అధ్యక్షత వహించగా జెండా ఆవిష్కరణ కు ముఖ్యఅతిథిగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మధుగారు హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా ముందుగా నేతన్న విగ్రహానికి పూలమాల వేసి అనంతరం మధు చేనేత జండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మధు, వెంకటనారాయణ మాట్లాడుతూ మన చేనేత కార్మిక సంఘం నేటికీ 90 వ వార్షికోత్సవం సందర్భంగా మన చేనేత పరిశ్రమ రక్షణకై చేనేత కార్మికులు శ్రేయస్సు కై సమరశీల పోరాటాలకు సిద్ధం కావలసిన సమయం ఆసన్నమైందని 10- 4- 1936 లో ఆవిర్భవించింది అని,చేనేత సోదరి సోదరీమణులారా శ్రేయోభిలాషులారా భారత దేశంలో వ్యవసాయం తర్వాత రెండవ అతిపెద్ద పరిశ్రమ చేనేత పరిశ్రమని మనందరికీ తెలిసిన విషయమే అయితే ఈ పరిశ్రమ ఈ చేనేత కళ 27 వేల సంవత్సరాల క్రితం ఆరప్ప



మోహాశీ జందార్ కాలంలో ఆనాటి చరిత్ర క త్రవ్వక లాలో బయట పడినటువంటి ఆధారం గా చరిత్ర కారు లు చెప్పే టట్టువంటి విషయం అప్పటికే చేనేత వస్త్రం తయారు దేశం లో ఉన్నది తెలిపారు. తరువాత కాలంలో 6000 సంవత్సరాల నుండి భారతదేశంలో చేనేత పరిశ్రమ చేనేత కళ నీ అనేది దేశంవ్య వెలుగోతుంది అని తెలిపారు. ఇది గమనించిన బ్రిటీష్ వాళ్లు ఈ చేనేత వృత్తిని ఆక్రమించి తద్వారా ఆదాయం సమకూర్చుకోవాలని దుర్బుద్ధితో 18 18లో కలకత్తాకు 15 కిలోమీటర్ల దూరంలో బట్టల మిల్లును ఏర్పాటు చేసి ఈ చేనేత పరిశ్రమలో ఉన్నటువంటి అనేక మందిని తమ పరిశ్రమ లోకి కూలీలుగా మార్చుకొని, ఈ చేనేత పరిశ్రమను దెబ్బతీస్తున్న తరుణంలో కార్మిక శక్తిని ప్రదర్శించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. తూర్పుగోదావరి జిల్లా ఉప్పాడ గ్రామం నివాసం పోచ్చల సత్యనారాయణ ఏలూరు నుండి కడుపు రాములు అలాగే కామ్ వీర్రాజు కృష్ణాజిల్లా లోని ఎర్ర త్రిశూల పాణి మెట్ల వీరయ్య. గుంటూరు జిల్లా నుండి గొంతు నాగయ్య. బండ్ల గారాటయ్య వీరందరి నాయకత్వంలో 1936.ఏప్రిల్ 10న తూర్పు గోదావరి జిల్లా ఉప్పాడలో చేనేత కార్మిక సంఘం ఏర్పాటుచేసి ప్రధాన కార్యదర్శిగా పుచ్చల సత్యనారాయణ. సహాయ కార్యదర్శిగా కడుపు శ్రీరాములను ఎన్నోకొని కార్మిక పక్షాన అనేక పోరాటాలు నడుపుతున్న సమయంలో ఇది సహించలేని కొద్దిమంది మాస్టర్ యువర్స్ కొద్ది మంది వ్యాపారులు కు కార్మికులు ఎదురు తిరిగి సంఘం ప్రతిష్టను. కొనసాగించారు.అలాగే కూటమి ప్రభుత్వం చేనేత దినోత్సవం రోజున హామీ ఇచ్చిన చేనేత కార్మికులకు నేతన్న భరోసా 25000 వేల రూపాయలు చొప్పున రెండు సంవత్సరాలకు కలిపి 50 వేల రూపాయలు కార్మికుల బ్యాంకు ఖాతాలో జమ చేయాలని చేనేతకు జీఎస్టీని పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని అలాగే నేత కార్మికులకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ మగ్గం ఉన్న ప్రతి చేనేత కార్మికులకు షరతులు లేకుండా అందించాలని వారు కోరారు. లేనిపక్షంలో చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో పోరాటాలకు సిద్ధం అవుతామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకటస్వామి సిపిఐ పట్టణ కార్యదర్శి రవికుమార్ సాయం కార్యదర్శి రమణ శ్రీనివాసులు చేనేత సంఘం జిల్లా ఉపాధ్యక్షులు విజయభాస్కర్, చేనేత నాయకులు శ్రీధర్, రామకృష్ణ,మల్లికార్జున,కొండ పార్థసారథి కొండ,రాజులు ఫవన్,లింగమ్మ,శివనాగేంద్ర, రామాంజి, గణేష్,ఆదినారాయణ మరియు చేనేత కార్మికులు పాల్గొన్నారు.

# తిరుపతి పట్టణంలో డ్రంక్ & డ్రైవ్‌పై ప్రత్యేక డ్రైవ్

## ఒకే రోజు 9 కేసులు నమోదు

**తిరుపతి, ఏప్రిల్ 15 (మనసులో మాట):**తిరుపతి పట్టణంలో డ్రంక్ & డ్రైవ్‌పై ప్రత్యేక డ్రైవ్ ఒకే రోజు 9 కేసులు నమోదు కోర్టు ద్వారా 9 మందికి శిక్షలు విధింపు ఒక్కొక్కరికి రూ.10,000/- చొప్పున మొత్తం రూ.90,000/- జరిమానా విధించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు ట్రాఫిక్ నియమాల ఉల్లంఘనపై జీరో టోలరెన్స్ విధానం అమలు. ఈరోజు



(15.04.2026) తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., గారి ఆదేశాల మేరకు, తిరుపతి ట్రాఫిక్ డీఎస్పీ గారి పర్యవేక్షణలో పట్టణంలో విస్తృతంగా డ్రంక్ & డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించడం లక్ష్యంగా నిర్వహించిన ఈ ప్రత్యేక డ్రైవ్‌లో, మద్యం సేవించి వాహనాలు నడిపిన 9 మంది వాహనదారులపై కేసులు నమోదు చేయబడినవి. వాహన తనిఖీల అనంతరం, గౌరవ 1వ స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టు, తిరుపతి శ్రీమతి ధనలక్ష్మి గారు, నిందితులను కోర్టులో హాజరుపరచగా, ప్రతి ఒక్కరికి రూ.10,000/- చొప్పున మొత్తం రూ.90,000/- జరిమానా విధించారు.

– జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., గారు సందేశం ఇస్తూ. మద్యం సేవించి వాహనం నడపడం వల్ల అనేక అమాయక ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నాయి. డ్రంక్ & డ్రైవ్‌పై తిరుపతి జిల్లా పోలీసులు కఠిన చర్యలు కొనసాగిస్తున్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఇలాంటి నేరాలను సహించము. రోడ్డు ప్రమాదాల నివారణలో ట్రాఫిక్ నియమాల పాటింపు అత్యంత కీలకం. ప్రజల భద్రత కోసం టెక్నాలజీ ఆధారిత తనిఖీలు, నిరంతర నిఘా కొనసాగిస్తున్నామన్నారు. ప్రతి వాహనదారు బాధ్యతతో వ్యవహరించి, మద్యం సేవించిన తర్వాత వాహనం నడపకూడదు. యువత ప్రత్యేకంగా జాగ్రత్తలు పాటించి, తమ కుటుంబ సభ్యుల భద్రతను కూడా దృష్టిలో ఉంచుకోవాలన్నారు జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ట్రాఫిక్ పోలీసులు నిరంతరం ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహిస్తున్నారని, ప్రజలు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించి పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# ఎం.వి.ఆర్ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

**పలమనేరు ఏప్రిల్ 15( మనసులో మాట):** విడుదలైన ఇంటర్మీడియట్ మొదటి, ద్వితీయ సంవత్సర ఫలితాలలో సాయి శ్రీ చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో సిఈసీ విభాగంలో మౌనిక (491/500) మరియు పద్మ శ్రీ (489/500) అదేవిధంగా బైపిసి విభాగంలో ఎన్ భావన (446/455) పి.సాయి గణేష్ (443/455), యం.పి.సి విభాగంలో శ్రీనిధి (462/470) వి. దీపిక (462/470) ఎంఈసి విభాగంలో పల్లవి (491/500), జాహ్నవి ( 488/500) లు రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమమైన మార్కులను సాధించారు.

ద్వితీయ సంవత్సర ఫలితాలలోఎంపీసీ విభాగంలో దేవిశ్రీ (988/1000), తరుణ్ ( 987/1000) బైపిసి విభాగంలో హారిక రెడ్డి (987/1000), ఇక్రా ( 984/1000) సిఈసి విభాగంలో మనీషా (977/1000)

ఎంఇసి విభాగంలో కె. కీర్తి (962/1000) లు కూడా రాష్ట్ర స్థాయిలో మొదటి ఐదు స్థానాలలో ఒకరుగా నిలవడం జరిగింది. ఇంతటి ఘన విజయం సాధించిన విద్యార్థులను,వారికి సహకరించిన అధ్యాపకులను, తల్లిదండ్రులను కళాశాల కరస్పాండంట్ ఎంవిఆర్ రెడ్డి, ప్రిన్సిపాల్ లక్ష్మి సుధా, అధ్యాపకబృందం అభినందించారు.



# దళితులపై ఫారెస్ట్ సిబ్బంది దౌర్జన్యం



**బాలాయపల్లి (మనసు లో మాట):-**మండలంలోని పల్లిపాడు గ్రామంలో సర్వే నంబర్లు 53, 54-20గా, 56-2 పరిధిలో ఉన్న వందల ఎకరాల ప్రభుత్వ భూముల సాగు చేసుకుంటున్నా దళితులపై ఫారెస్ట్ సిబ్బంది దౌర్జన్యం చేయడం తగదని బుధవారం పేర్కొన్నారు.గ 15 ఏళ్లుగా సాగు చేసుకుంటున్నారు

భూములను వెంకటగిరి ఫారెస్ట్ రేంజ్ అధికారులు అకస్మా త్తుగా ఈ భూములను "రిజర్వ్ ఫారెస్ట్"గా పేర్కొంటూ, ఎటువంటి స్పష్టమైన రికార్డులు చూపకుండా దళితులను బెదిరించడం ప్రారంభించారు.ఫారెస్ట్ సిబ్బంది జేసీబీ యంత్రంతో సర్వే నం. 53లో ట్రెంచ్ వేయడానికి ప్రయత్నించగా, గ్రామంలోని దళితులు మరియు పేదవర్గాల ప్రజలు సిపిఎం ఆధ్వర్యంలో అడ్డుకున్నారు.డక్కిలి ఫారెస్ట్ డిఆర్ఓ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ, "సెక్షన్ 15 ప్రకారం ఇది రిజర్వ్ ఫారెస్ట్, ఇందులోకి ఎవరు ప్రవేశించినా కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తాం" అంటూ దళితులను బెదిరించడం, దుర్భాషలాడడం జరిగింది.దీనిపై స్పందిం చిన సిపిఎం వెంకటగిరి నియోజకవర్గ కార్యదర్శి వడ్డీపల్లి చెంగయ్య మాట్లాడుతూ సర్వే నం. 53లో రిజర్వ్ ఫారెస్ట్ అని ఎక్కడా అధికారిక నోటిఫికేషన్ లేదు రెవెన్యూ రికార్డులు (అడంగల్, 1-బి, ఎఫ్ఎంబి) ప్రకారం ఇది పూర్తిగా ప్రభుత్వ పరంబోకు భూమి ఫారెస్ట్ అధికారులు రాజకీయ ఒత్తిడితో వ్యవహరిస్తూ పేదలకు అన్యాయం చేస్తున్నారు.

అని తీవ్రంగా ఖండించారు.ఇక అదే సమయంలో గ్రామంలోని ప్రభావశీల వ్యక్తులు జేసీబీలతో భారీగా ప్రభుత్వ భూములను ఆక్రమిస్తున్నా, వారిపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం స్పష్టమైన వివక్షకు నిదర్శనం అని ఆరోపించారు. వెంటనే ఫీల్డ్ ఇన్‌స్పెక్షన్ నిర్వహించా లని అన్నారు.భూముల అసలు స్థితిని అధికారికంగా ప్రకటించాలని అన్నారు. ఫారెస్ట్ సిబ్బంది బెదిరింపులను నిలిపివేయాలని అన్నారు. అర్హులైన దళితులకు పట్టాలు మంజూరు చేయాలని అన్నారు.పేదలకు భద్రత కల్పించాల న్నారు.ఫారెస్ట్ అధికారుల దౌర్జన్యాలకు అడ్డుకట్ట వేయకపోతే, పేదలకు భూమి దక్కేవరకు సిపిఎం ఆధ్వర్యం లో ఉద్యమం మరింత ఉధృతం చేస్తాము" అని తెలిపారు.

గ్రామ ప్రజలు ఐక్యంగా పోరాడుతూ తమ హక్కులను సాధించుకుంటామని స్పష్టం చేశారు. ఫారెస్ట్ రేంజర్ ఆఫీసర్ మరియు సిపిఎం నాయకులు మధ్య చర్చలు జరిగాయి తాసిల్దారు గారి సూచనలు మేరకు జాయింట్ సర్వే జరిగే వరకు గ్రామస్తులు ఎవరు కూడా ఆక్రమణలకు దిగకూడదని అలాగే ఫారెస్ట్ వారు కూడా ఎటువంటి ట్రెంచ్ తీయడం గాని చేయకూడదని గ్రామస్తులు కూడా ఆక్రమణకు దిగకూడదని ఒప్పందం కుదిరింది దాంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రాజగోపాల్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రాజయ్య స్థానిక నాయకులు వెంకటరమణయ్య రఫీ శేషయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

### ఇంటర్ ఫలితాలలో విజయదుందుభి మోగించిన

# ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినీలు

**- ప్రిన్సిపాల్ వనిత వాణి.**



**ధర్మవరం ఏప్రిల్ 15 (మనసులో మాట)** .. ఇంటర్ ఫలితాలలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినీలు విజయదుందుభి మోగించడం జరిగిందని ప్రిన్సిపాల్ వనిత వాణి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ద్వితీయ సంవత్సరపు లో 141 మంది పరీక్షలు రాయగా 117 మంది ఉత్తీర్ణత సాధించి 83 శాతంనమోదు కావడం జరిగిందన్నారు. ఒకేషనరీ విభాగంలో 85 మంది కు గాను 71 మంది ఉత్తీర్ణులు కాగా 84 శాతం నమోదు కావడం జరిగిందన్నారు. టాపర్లుగా ఎస్. భవాని ఎంపీసీ 986 మార్కులు, పి గాయత్రి 985 మార్కులు ఎంపీసీ గ్రూప్, పి లలిత ఎంపీసీ గ్రూపులో 979 మార్కులు, ఎన్. మాధవి బైపీసీ గ్రూపులో 985 మార్కులు, బి హేమత పశ్విని బైపిసి లో 982 మార్కులు, ఎస్ అంజుం పరహాత్ సీఈసీ లో 934 మార్కులు, పి రుక్షార సీఈసీ లో 906 మార్కులు, పి వాణి హెచ్ఈసి లో 788 మార్కులు కైవసం చేసుకున్నారన్నారు. అదేవిధంగా ఒకేషనల్ లో ఎస్ సాఫీయా రెండవ ఎంఎల్టి లో 959 మార్కులు, ఎం సుప్రియ రెండవ ఎం పి హెచ్ డబ్ల్యు 954 మార్కులు, ఎన్ అంజుమాన్ కౌషల్ రెండవ ఎంపిహెచ్డబ్ల్యులో 947 మార్కులు సంపాదించారని తెలిపారు. తదుపరి ప్రథమ సంవత్సరం ఫలితాలలో 114 మంది పరీక్షలు రాయిగా 82 మంది ఉత్తీర్ణత సాధించారని మొత్తము 72 శాతము నమోదు కావడం జరిగిందన్నారు. ఒకేషనల్ విభాగంలో 88 మంది హాజరుకాగా 58 మంది ఉత్తీర్ణులు అయ్యారని 66 శాతము నమోదు కావడం జరిగిందన్నారు. టాపర్లుగా కే ప్రీతీ ఎంపీసీ గ్రూపులో462 మార్కులు, వి అమృతవల్లి ఎంపీసీ గ్రూపులో 459, డి గీతిక ఎంపీసీ గ్రూపులో 450 రెండు మార్కులు, ఒకేషనల్ లో కె అంజలి ఫస్ట్ ఓఏలో 476 మార్కులు, జి సంజీవరాణి ఎంపీహెచ్డబ్ల్యూలో 475 మార్కులు, డి జయశ్రీ ఎమ్మెల్టి లో 474 మార్కులు సాధించడం జరిగిందని తెలిపారు. ప్రతిభ కనపరిచిన, కాపరుగా నిలిచిన విద్యార్థినీలకు ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపకులు, కళాశాల కమిటీ అభినందన శు భాకాంక్షలు తెలియజేశారు.

# ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఇంటర్ ఫలితాలు

**- కళాశాల ప్రిన్సిపాల్ పద్మశ్రీ**







**ధర్మవరం ఏప్రిల్ 15 (మనసులో మాట)** పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఇంటర్ ఫలితాలను కళాశాల ప్రిన్సిపాల్ పద్మశ్రీ తెలిపారు. ఈ సందర్భంగా ఫలితాలు గూర్చి మాట్లాడుతూ ప్రథమ సంవత్సరంలో 28 శాతం ఉత్తీర్ణత, ద్వితీయ సంవత్సరపు ఫలితాల్లో 46 శాతం ఉత్తీర్ణత కావడం జరిగిందని తెలిపారు. ప్రథమ సంవత్సరం విద్యార్థులలో 127 మంది పరీక్షలు రాయగా అందులో 35 మంది ఉత్తీర్ణత కావడం జరిగిందన్నారు. జనరల్ విభాగంలో 53 మంది పరీక్షలు రాయగా అందులో 16 మంది ఉత్తీర్ణులు కావడం జరిగిందన్నారు. ఒకేషనల్ విభాగంలో 74 మంది హాజరు కాగా 19 మంది ఉత్తీర్ణులు కావడం జరిగిందన్నారు. ప్రథమ సంవత్సరం విద్యార్థులలో టాపర్స్ బి విశ్వతేజ (ఎం ఎల్ టి) 454 మార్కులు, ఎస్ పవన్ కుమార్ సీఈసీ 435 మార్కులు, కే ధనుష్ ఎంపీసీ గ్రూప్ 425 మార్కులు రావడం జరిగిందన్నారు. ద్వితీయ సంవత్సరపు ఫలితాలలో 118 మంది పరీక్షలకు హాజరుకాగా అందులో 54 మంది ఉత్తీర్ణత సాధించారని, మొత్తము ఉత్తీర్ణత శాతం 46 శాతంగా నమోదయిందన్నారు. ఒకేషనల్ విభాగంలో 67 మంది హాజరుకాక 26 మంది ఉత్తీర్ణులు కావడం జరిగిందని 39 శాతం నమోదు కావడం జరిగిందన్నారు. వీరిలో టాపర్స్ ఎస్ అరిఫ్ మాలిక్ ఎంపీసీ గ్రూప్ 949 మార్కులు, డి ఫారూఖ్ ఎం ఎల్ టి 923 మార్కులు, ఎస్ యువరాజ్ బైపిసి 915 మార్కులు రావడం జరిగిందన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపకులు ఉత్తీర్ణులైన విద్యార్థులను, టాపర్ గా నిలిచిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

# ఇంటర్ ఫలితాల నందు ఎస్.వి జూనియర్ కళాశాల ప్రభంజనం



**పలమనేరు ఏప్రిల్ 15 ( మనసులో మాట):** 25 -26 విద్యా సంవత్సరంలో కళాశాలను ప్రారంభించి స్థాపించిన మొదటి సంవత్సరంలోనే పలమనేరు పట్టణంలో అత్యధిక ఉత్తీర్ణత శాతంతో పాటు 400 పైన 63 మంది విద్యార్థులు సాధించటం హర్షనీయమని కళాశాల ప్రిన్సిపాల్ కిరణ్ కుమార్ తెలిపారు. వీరిలో సి.ఈ.సి. గ్రూప్ నందు కే. శ్రీ గీత 486/500, ఎం. ఇమ్రాన్ భాష 486/500, ఎంపీసీ.గ్రూప్ నందు పి. జోష్ణ460/470, డి.భరత్ 451/470 అత్యధిక మార్కులు సాధించారు. వీరిని అధ్యాపకులను కళాశాల కరస్పాండెంట్ ఇంటి. మనోహర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ హర్ష,శివ శంకర్,రమణ,కే.సి.రెడ్డి,రెడ్డప్ప, తదితరులుపాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షా ఫలితాలలో మదర్ తెరిసా మాధవి జూనియర్ కళాశాలల విద్యార్థుల ప్రభంజనం



ARSHIYA S-989 | ASHFAQ NOWSHAIN S A 450 | CHARAN K-490 | GEETHA M R-976 | HUSSAIN RMD 976 | KEERTHANA K 983 | LOKESHWARI M D 492 | NAHIDA SAARA GA 984 | POOJITHA M S 466 | SWETHA SREE K 466

**పలమనేరు ఏప్రిల్ 15 ( మనసులో మాట):** గత మార్చి నెలలో జరిగిన ఇంటర్ పరీక్ష ఫలితాలు బుధవారం విడుదలైనాయి. ఈ ఫలితాలలో పలమనేరులోని మదర్ తెరిసా జూనియర్ కళాశాల మరియు మాధవి జూనియర్ కళాశాలల విద్యార్థులు ప్రభంజనం సృష్టించి టౌన్ టాపర్స్ గా నిలవడమే కాక అత్యుత్తమ ఫలితాలను సాధించినట్లు కళాశాల కరస్పాండెంట్ ఎం రవీంద్రబాబు తెలిపారు. ఇంటర్ రెండవ సంవత్సరంలో ఎంపీసీలో ఎస్ అసియా అనే విద్యార్థులు 989 మార్కులతో టౌన్ టాపర్సుగా నిలిచారు. బైపీసీ గ్రూపులో వహీదా సారా అనే విద్యార్థిని984 మార్కులతో, కే కీర్తన983 మార్కులతో ఎం ఇ సి లో టాపర్స్ గా ఎంఆర్ గీత976 మార్కులతో ఆర్ఎండి హుసేన్ సీఈసీ లో టాపర్స్ గా నిలిచారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో ఎంపీసీ గ్రూపులో 466 మార్కులతో కే శ్వేత శ్రీ, ఎం ఎస్ పూజిత టౌన్ టాపర్స్ గా నిలిచారు. బైపీసీలో అస్మాక్ నౌషెన్455 మార్కులతో సీఈసీ లో కె. చరణ్490 మార్కులతో ఎండి లోకేశ్వరి ఎం ఈ సి లో492 మార్కులతో టాపర్స్ గా నిలిచారు. ఈ ఫలితాలలో విజయం సాధించిన విద్యార్థులను అధ్యాపకులను కరస్పాండెంట్ ఎం రవీంద్రబాబు, చైర్మన్ ఎంఆర్ సునీల్, డైరెక్టర్ డాక్టర్ రాజేందర్ రెడ్డి, ప్రిన్సిపల్ దివాకర్ రెడ్డి వారిని అభినందించారు.

# సరిహద్దు దాటి వస్తే చర్యలు తప్పవు

### - కడప జిల్లా హిజ్రాలకు ఎస్ఐ వార్నింగ్



**ఆత్మకూరు, ఏప్రిల్ 15 ( మనసులో మాట):** కడప జిల్లా సరిహద్దులు దాటి నెల్లూరు జిల్లాలోకి అడుగుపెట్టి సమస్యలు సృష్టిస్తే చర్యలు తప్పవని మర్రిపాడు ఎస్సై శ్రీనివాసరావు హిజ్రాలకు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. నెల్లూరు జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల, ఏఎస్పీ దీక్ష ఆదేశాల మేరకు కడప జిల్లాకు చెందిన హిజ్రాలను మర్రిపాడు పోలీస్ స్టేషను పిలిపించి వారితో సానుకూలంగా మాట్లాడారు. కడప జిల్లాకు చెందిన హిజ్రాలు బద్వేలు పరిసర ప్రాంతాలలోనే వృత్తిపరంగా చట్టపరమైన కార్యకలాపాలు నిర్వహించుకోవాలని, అలా కాదని నెల్లూరు జిల్లా సరిహద్దు ప్రాంతాల అటవీ బార్డర్లలోకి ప్రవేశించి ఇష్టానుసారంగా జాతీయ రహదారిపై వాహనదారులను ఆపి ఇబ్బందులకు గురిచేస్తూ డబ్బులు ఇవ్వమని అరాచకాలు చేస్తే ఉపేక్షించేది లేదని వారిని హెచ్చరించారు. ఇటీవల మర్రిపాడులో ఓ హిజ్రా బైకులను ఆపి ఓ వ్యక్తిని రూ.10 అడగగా అతను చిల్లర లేదని 100 రూపాయలు చూపించడంతో ఆ వంద రూపాయలను దౌర్జన్యంగా లాక్కొని వెళ్లిపోవడం సమంజసమేనా అని ఎస్ఐ వారిని ప్రశ్నించారు.మేము అలాంటి చర్యలకు పాల్పడంము మా జీవనం గడిచేందుకు కొంత యాచక వృత్తితో జీవనం సాగిస్తున్నామని, మాకు ఎలాంటి ఆంక్షలు విధించవద్దు అని ప్రాధేయ పడిన ఎస్సై కనికరించకపోగా ఇవి నా వ్యక్తిగత ఆదేశాలు కావు.. జిల్లా ఎస్పీకి మీపై ఫిర్యాదులు వెళ్లడంతో వారు ఇచ్చిన ఆదేశం అని ఇందులో ఎలాంటి మార్పు ఉండబోదని, చేసే వృత్తి పనుల్లో పారదర్శకత నైపుణ్యం ఉండాలే తప్ప పలువురిని ఇబ్బటది పెట్టే విధంగా ఉండకూడదన్నారు. చట్టాలను ఉల్లంఘిస్తే శిక్షలు తప్పవని హుకూంజారీ చేశారు. దీంతో చేసేదేమీ లేక హిజ్రాలు ఆవేదనతో వెనుతిరిగి వెళ్ళిపోయారు.

# ఆపదలో ఉన్న జన సైనికుడికి అండగా జనసేన కుటుంబం



**కావలి, ఏప్రిల్ 15 ( మనసులో మాట):** కావలి నియోజకవర్గం దగదర్తి మండలం, అనంతవరం గ్రామానికి చెందిన జనసేన ఉద్యమి కూనప రెడ్డి వినయ్ రెండు రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ప్రస్తుతం మెడికవర్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. ఈ క్లిష్ట సమయంలో, పవన్ కళ్యాణ్ సేవా స్ఫూర్తిని ఆచరణలో చూపుతూ, జనసేన కుటుంబం వెంటనే అండగా నిలిచింది...అనంతవరం గ్రామ సభ్యులందరూ కలిసి , వినయ్ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న నేపథ్యంలో ఏకమై జనసేన క్రౌడ్ ఫండింగ్ చేపట్టి కొంత మొత్తాన్ని సమీకరించారు. ఈ కార్యక్రమానికి ఆస్ట్రేలియా, క్వీన్స్‌ల్యాండ్ జనసేన నాయకులు అడపా పవన్ ఆద్వర్యం లో కొంత ఆర్థిక సహాయం కూడా అందింది.

జనసేన నెల్లూరు జిల్లా నాయకుల పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహించాలని జిల్లా పర్యవేక్షకులు వేములపాటి అజయ్ సూచించగా, జిల్లా నాయకులు "వేములపాటి అజయ్" 10,000, చిట్టమూరు ప్రవీణ్ రెడ్డి 10,000 అదనంగా ఆర్థిక సహాయం అందించి మొత్తం రూ.1,00,000 సేకరించారు.

హాస్పిటల్‌కు వెళ్లి వినయ్, వారికుటుంబ సభ్యులను పరామర్శించి 1,00,000 మొత్తాన్ని వినయ్ కుటుంబ సభ్యులకు పవన్ కళ్యాణ్ తరపున జనసేన నాయకులు కిషోర్ గునుకుల,చిట్టమూరు ప్రవీణ్ తదితరులు అందజేసారు...

ఈ సందర్భంగా జనసేన కుటుంబం మరోసారి తన ఐక్యతను, సేవా భావాన్ని చాటుకుంది. కష్టకాలంలో ఒకరికొకరం అండగా నిలవడం జనసేన సిద్ధాంతమని,గత మూడు సంవత్సరాలుగా ఉద్యమి గా నమోదు చేసుకుంటూ జనసేన చురుకుగా పాల్గొంటున్న కూనపరెడ్డి వినయ్ త్వరగా కోలుకుని ఆరోగ్యంగా తిరిగి రావాలని, అలాగే మళ్లీ జనసేన పార్టీకి తన సేవలను అందించాలని అందరూ ఆకాంక్షించారు.

జనసేన కుటుంబం మరోసారి తన ఐక్యతను చాటుకుంది. కష్టకాలంలో ఒకరికొకరం అండగా నిలవడం, బాధలో ఉన్న వారిని ఆదుకోవడం పవన్ కళ్యాణ్ నేర్పిన మార్గం అని నాయకులు తెలిపారు.

ఇంకా చికిత్స కోసం మరింత ఆర్థిక సహాయం అవసరం ఉన్నందున, సహాయం చేయగల ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని మనవి చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్ గునుకుల, సీనియర్ నాయకులు చిట్టమూరు ప్రవీణ్ రెడ్డి, జిల్లా సంయుక్త కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, సనత్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవారి దర్శనం పేరిట బురిడీ - ఎట్టకేలకు కేటుగాళ్లు అరెస్ట్

**శ్రీవారి దర్శనాలకు వచ్చే భక్తులకు వసతి పేరుతో మోసాలకు పాల్పడుతున్న ముఠా అరెస్ట్ అయింది. శ్రీవారి బ్రేక్ దర్శనాలతో పాటు తిరుమలలో ఏసీ, నాన్ ఏసీ గదులు తీసిస్తామని సోషల్ మీడియాలో ప్రచారం చేసిన ఇద్దరు కేటుగాళ్ళ దందాకు పోలీసులు చెక్ పెట్టారు. శ్రీవారి దర్శనం పేరుతో..**





**తిరుపతి, ఏప్రిల్ 15 ( మనసులో మాట):** తిరుమల శ్రీవారి దర్శనాలకు వచ్చే భక్తులకు వసతి పేరుతో మోసాలకు పాల్పడుతున్న ముఠా అరెస్ట్ అయింది. శ్రీవారి బ్రేక్ దర్శనాలతో పాటు తిరుమలలో ఏసీ, నాన్ ఏసీ గదులు తీసిస్తామని సోషల్ మీడియాలో ప్రచారం చేసిన ఇద్దరు కేటుగాళ్ళ దందాకు పోలీసులు చెక్ పెట్టారు. శ్రీవారి దర్శనం పేరుతో దాదాపు 100 మందినిపైగా మోసగించిన చిత్తూరు జిల్లా పెనుమూరుకు చెందిన పవన్ కుమార్ రెడ్డి, చెన్నకేశవ రెడ్డిలను అరెస్ట్ చేసారు. శ్రవణ్ కళ తిరుమల తిరుపతి దేవస్థానం అనే పేరుతో ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, ఎక్స్ పేజీలను క్రియేట్ చేసి మోసాలు పాల్పడినట్లు గుర్తించారు.

రెండేళ్లుగా భక్తులను మోసగిస్తూ అందిన కాడికి దోచుకున్న ముఠా చేతిలో మోసపోయిన భక్తులు తెలుగు రాష్ట్రాలతో పాటు మహారాష్ట్ర, తమిళనాడు, కర్ణాటక. కేరళ రాష్ట్రాలకు చెందిన వారు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. భక్తుల నుంచి అందిన ఫిర్యాదులతో కేసు నమోదు చేసిన తిరుమల టూ టౌన్ పోలీసులు ఇద్దర్ని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. 2022లోనే పవన్ కుమార్ రెడ్డిపై తిరుమల టూ టౌన్ పిఎస్ లో కేసు నమోదు కాగా.. అప్పటి నుంచి దొరక్కుండా భక్తులను మోసగిస్తున్న ముఠా ఎట్టకేలకు పట్టుబడింది. ఫేక్ వెబ్ సైట్‌లు, దళారీల చేతిలో మోసపోవద్దని పోలీసులు చెబుతున్నారు. టీటీడీ అఫీషియల్ వెబ్ సైట్ నుంచి మాత్రమే దర్శన టికెట్లు, వసతి పొందాలని సూచిస్తున్నారు.



### అగ్ని ప్రమాదాలకు అవగాహన నిర్వహించిన

# ఫైర్ ఎస్సై రామకృష్ణ

**మార్కాపురం, ఏప్రిల్ 15 ( మనసులో మాట):** అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా మార్కాపురం లోని జగదీశ్వరి థియేటర్ నందు, సిఎంఆర్ షాపింగ్ మాల్ నందు, రాయవరం గ్రామం నందు అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా మార్కాపురం రైల్వే స్టేషన్, మార్కాపురం ఆర్టీసీ బస్టాండ్ నందు ప్రజలకు అగ్ని ప్రమాదాల పట్ల అవగాహన కల్పించి, అగ్ని ప్రమాదాలు జరగకుండా ఎటువంటి జాగ్రత్త చర్యలు పాటించాలి మరియు అనుకోకుండా ఏదైనా అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ఆ ప్రమాదం నుండి ఏ విధంగా తమ ప్రాణ ఆస్తి నష్టాలను కాపాడుకోవాలో వారికి వివరించడం జరిగింది. పాంప్లెట్స్ ను అందరికీ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా జాగ్రత్త చర్యలు గల పోస్టర్స్ ను ఆ యొక్క ప్రదేశములలో అందరికీ కనబడే విధంగా అక్కడ అతికించడం జరిగింది.

# అన్న క్యాంటీన్ ను ప్రారంభించిన దర్శి తెదేపా ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ



**ప్రకాశం జిల్లా.. ఏప్రిల్ 15 ( మనసులో మాట):** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమరావతి లో 62 అన్నా క్యాంటీన్లను వర్చువల్ గా ప్రారంభించారు. అందులో మన దర్శి ఉండడం చాలా ఆనందంగా ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపిన ఇంచార్జి గొట్టిపాటి లక్ష్మి. కూటమి ప్రభుత్వం ఇప్పటికే రెండు వందల అరవై ఐదు అన్నా క్యాంటీన్లో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించడం చాలా గొప్ప విషయం అని అందులో భాగంగా ఈరోజు అన్న క్యాంటీన్ దర్శి ప్రజలకు అందించడం ఎంతో ఆనందంగా ఉందని ఈ మంచి కార్యక్రమాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని డాక్టర్ లక్ష్మీ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న దర్శి నియోజకవర్గశీ టిడిపి నాయకులు కార్యకర్తలు మరియు అధికారులు

# రక్త మోడిన నెంబర్ 565 జాతీయ రహదారి...

నెల్లూరు జిల్లా మెట్ట ప్రాంతంలోని నెంబర్ 565 జాతీయ రహదారి రక్త మోడింది. కలువాయి నుండి అనంతసాగరం మండలం ఉప్పలపాడు గ్రామానికి తోలుకొని మాగాణి వైపు మేత కోసం వెళుతుండగా వెంకటరెడ్డిపల్లి వద్ద జాతీయ రహదారిపై ఓ టిప్పర్ గొర్రెల మంద పైకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో 30కి పైగా గొర్రెలు అక్కడకక్కడే మృత్యువాత పడ్డాయి. మరి కొన్నింటికి తీవ్ర గాయాలు పాలయ్యాయి. ఉయ్యాలపల్లికి చెందిన కాపరులు అనంతసాగరం మండలం ఉప్పలపాడుకు గొర్రెలను మేత కోసం తోలుకెళుతుండగా ఈ దుర్ఘటన జరిగింది. పెద్ద ఎత్తున గొర్రెలు ప్రమాదంలో మృత్యువాత పట్టడంతో గొర్రెల కాపరులు లబోదిబోమంటూ అల్లాడిపోతున్నారు. ప్రమాదంలో దాదాపు 5 లక్షల పైగా విలువైన గొర్రెలు మృత్యువాత పడ్డాయని బాధిత గొర్రెల యజమానులు రొండ్ల నగేష్,నాలి సుధాకర్ లు కన్నీరు మున్నీరవుతున్నారు... ప్రమాద సమాచారాన్ని తెలుసుకున్న కలవాయి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. గొర్రెల మంద పైకి దూసుకెళ్లిన టిప్పర్ను అదుపుల్లోకి తీసుకున్నారు. ప్రమాదంపై విచారణ చేపట్టారు.

